VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd. No, H. 203

విశాలాంధ్ర

నంపుటి 17, నంచిక 247] విజయవాడ 18—12—1967 సోమవారం [4 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం నంచిక 15 పైసలు

	ఏజంటు ద్వారా		పోను ద్వారా
నంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00
6 నెలలకు	రు. 22-00	...	రు. 25-50
3 నెలలకు	రు 11-25	...	రు. 12-75
నెలకు	రు. 3-75	...	రు. 4-25

కేరళ ప్రభుత్వం ను డి వైదొ గరాదని రాష్ట్ర ఎస్. ఎస్. పి. మహాసభ నిర్ణయం

(తిరూర్, డిసెంబరు 17

కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వంలో ఎస్ ఎస్ పి కొనసాగాలని నేడిక్కడ కేరళ ఎస్ ఎస్ పి మహాసభలో తీర్మానించారు అయితే సామాన్యుని రక్షణ సమస్యలు త్వరితంగా పరిష్కరించబడని పక్షంలో మంత్రివర్గం నుండి వైదొలగేందుకు ఎస్ ఎస్ పి. సందేహించరాదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ట్యూషన్ ఫీజుల హెచ్చింపుకు నిరసనగా

ఆందోళన కొనసాగించడానికి విద్యార్థుల నిర్ణయం

హైద్రాబాద్ లో 250 మందితో జరిగిన తెలంగాణా హైస్కూలు విద్యార్థిప్రతినిధుల సదస్సులో

పోరాట నిర్వహణకు కేంద్ర కార్యాచరణకమిటీ యేర్పాటు

హైదరాబాద్, డిసెంబరు 17

250 మంది ప్రతినిధులతో పాత యం. ఎస్. ఏ హాస్టల్‌లో ఈ రోజు ఉదయం జరిగిన తెలంగాణా హైస్కూలు విద్యార్థి ప్రతినిధుల సదస్సు ట్యూషన్‌ఫీజుల హెచ్చింపుకు నిరసనగా ఆందోళన కొనసాగించాలని నిర్ణయించింది.

హైద్రాబాద్‌లో ప్రస్తుతం వేరువేరుగా పనిచేస్తున్న రెండు కార్యావరణ కమిటీలను విలీనంచేసి తెలంగాణా అంతటికీ ఒకటిగా, కేంద్ర కార్యావరణ కమిటీని యేర్పాటు చేశారు

ట్యూషన్‌ఫీజుల హెచ్చింపుకు నిరసనగా రెండుమాసాల అనంతరం సాగిన తెలంగాణా విద్యార్థి పోరాటం తర్వాత ఈ కేంద్ర కార్యావరణ సంఘాన్ని యేర్పాటు చేయడం గణనీయమైన విషయంగా ఉక్కడి విద్యార్థులు భావిస్తున్నారు.

ప్రతినిధులు హర్షధ్వానాల మధ్య ఈ నిర్ణయాన్ని ధృవీకరించారు

అంతకుముందు తొమ్మిది తెలంగాణా జిల్లాలనుండి 250 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

కేంద్ర కార్యావరణ కమిటీ అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీ దర రెడ్డి హైద్రాబాద్‌కు చెందిన శ్రీ అనిల్ యాదవ్‌ను ఎన్నుకున్నారు.

శ్రీయుతులు లింగేశ్వరరావు (హైదరాబాద్), ఉపేంద్ర (వరంగల్), ఈశ్వరసింగ్ (ఆదిలాబాద్), ఉపాధ్యక్షులుగా యెన్నుకున్నారు.

శ్రీయుతులు. హనుమంత్ (మహబూబ్ నగర్) నరసింహ (నల్లగొండ) శాంతారావ్ (అమ్మం) సంయుక్త కార్యదర్శులుగా యెన్నుకున్నారు.

11 మంది సభ్యులతో కార్యవర్గాన్ని యెన్నుకొన్నారు.

తర్వాత ఉత్సాహంగా సాగాయి 30 మంది తర్వాత పాల్గొన్నారు

కేంద్ర కార్యావరణ కమిటీ ముఖ్యమంత్రిని కలుసుకొని తమ విద్యార్థి కార్యావరణను నిర్వహిస్తుంది.

న్యాయ సమ్మతమైన కోర్కెల సాధనకు విద్యార్థులు కొనసాగిస్తున్న ఉద్యమంపై పోలీసులు చేస్తున్న పాశవిక దౌర్జన్యాలను తీవ్రంగా అందిస్తూ తీర్మానించారు రాష్ట్రవ్యాప్తంగా తమ సమస్యలను తెలియజేయడానికి ఆందోళనను సాగిస్తున్న విద్యార్థులను అభినందిస్తూ తీర్మానించింది.

తెలంగాణాలోని అనేక ప్రాంతాలలో విద్యార్థులపై జరుగుతున్న దాడులను వెంటనే యెత్తివేయాలని, అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలని తీర్మానించింది

ఖమ్మం, వరంగల్, అదిలాబాద్ జిల్లాలలో సమ్మె పునః ప్రారంభ

హైదరాబాదు డిసెంబరు 17

ట్యూషన్‌ఫీజుల హెచ్చింపుకు నిరసనగా ఖమ్మం వరంగల్ అదిలాబాద్ జిల్లాలలో విద్యార్థులు సమ్మెను పునః ప్రారంభించినట్లు అధికారయుత సమాచారం తెల్పుతోంది

తెలంగాణాజిల్లాలలో సభలు ఊరేగింపులపై విషేదాల్ని నిరసిస్తూ విద్యార్థులు పలు సన్నివేశాలలో ప్రదర్శనలు ఊరేగింపులు జరిపారు.

నిన్ననే సమ్మె ప్రారంభించిన ఖమ్మం విద్యార్థులు నేడు పెద్ద ఊరేగింపు జరిపారు పోలీసులు కలుగజేసుకొని వారిని చెదరగొట్టారు.

వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్‌లో విద్యార్థులు విషేదోత్తర్వుల్ని నిరసిస్తూ నిన్న జరిపిన ఊరేగింపుని పోలీసులు చెదరగొట్టారు

వరంగల్‌జిల్లాలోనిపర్వతగిరిలో విద్యార్థుల ఊరేగింపు కూడా పోలీసులు చెదరగొట్టారు.

అమ్మం విద్యార్థులు బస్సులపైనా వీధి దీపాలపైనా రాళ్ళు దుర్వారని పోలీసుల ఆరోపణ



"కలకత్తా పట్నం పోదమంటే చీకటేమిర అన్నయా?"

"రాజ్యాంగచట్టం నలగద్రొక్కుచు నడిచిరావలె చెల్లెలా!"

—శంకర్స్ వీక్లీ సౌజన్యంతో

విభేదాలను విస్తరించి భాషాభివృద్ధికి పాటుబడండి రాష్ట్రపతి హితవు

న్యూఢిల్లీ డిసెంబరు 17

వివిధమైన భాషా విభేదాలను అనవసరంగా పెంచి భారతదేశపు అభివృద్ధి పరచటానికి జరిపే కృషిపై కేంద్రీకరించండి అని భారత రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నేడిక్కడి ద్వితీయ జాతీయ గ్రంథ ప్రదర్శనను ప్రారంభిస్తూ అన్నారని తెలిపారు.

భారతీయ భాషలన్నిటికీ మనమిస్తే తర్కిత ఉన్నది ప్రజల వాటిని ఎంతగా అభివృద్ధి పరచడమను నాస్త్రీను రాంకెతక విషయాలను భావ రూపంలో చెప్పటానికి తగినట్లుగా వాటిని అభివృద్ధి పరచాలని ఆయన చెప్పారు.

గ్రంథాలు ప్రజలను విద్యావంతులుగా చేస్తాయి విద్యావంతులైన ప్రజలే ప్రజాస్వామ్యానికి తోడని అని రాష్ట్రపతి పేర్కొన్నారు. గ్రంథాల చదరవు సామాన్యుల కందుబాటులో ఉండాలన్నారు.

ప్రతి సంవత్సరం ప్రపంచంలో మొత్తం ఉత్పత్తి అయే 500 కోట్ల గ్రంథాలలో సగం అసియాలో అభివృద్ధి పొందుతున్న దేశాలలో 1 కోటి 30 లక్షలు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయని దీన్నిబట్టి భారతలో గ్రంథాల ఉత్పత్తిలో అభివృద్ధి పరచాలని డాక్టర్ హుస్సేన్ తెలిపారు.

15 రోజులపాటు జరిగే ఈ ప్రదర్శన 1964 లో బొంబాయిలో జరిగిన ప్రదర్శన కన్నా చాలా పెద్దది మొత్తం 200 దుకాణాలలో భారత, విదేశ ప్రచురణకర్తలు 1 లక్ష గ్రంథాలను ప్రదర్శిస్తున్నారు.

(యు ఎన్. ఐ)

శిఖండి మోసానికు ఐక్యసంఘటనసవాల్

రాజీనామాకు సమ్మతిస్తే మరో పర్యాయం రాష్ట్రవ్యాపిత సార్వత్రిక సమ్మెకుతాము సిద్ధము

కలకత్తా డిసెంబరు 17

మరో పర్యాయం సార్వత్రిక సమ్మె జయప్రదమయితే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడానికి డాక్టర్ పి సి ఘోష్ అంగీకరించేటట్లయితే తిరిగి రాష్ట్రవ్యాప్త పితసార్వత్రికసమ్మెను నిర్వహించడానికి ఐక్యసంఘటన సిద్ధమని ఐక్యసంఘటన ప్రతినిధి ఒకరు నేడిక్కడ ప్రకటించారు

"కార్మికుల రైతుల మద్దతును పొందలేక ఐక్యసంఘటన నాయకులు యువ విద్యార్థులను తప్పుత్రోవపట్టించడానికి ప్రయత్నిస్తున్నారు" అని డాక్టర్ ఘోష్ చేసిన ప్రకటనను ఎస్టాపిస్తూ ఆ ప్రతినిధి పై విధంగా సవాల్ చేశారు.

10 రోజుల్లో నవంబరు 22, 23 23 తేదీలలో మూడుసార్వత్రిక సమ్మెలను జయప్రదంగా నిర్వహించాం ముఖ్యమంత్రిపదవికి రాజీనామాచేయడానికి ఘోష్ సమ్మతించినట్లయితే మరో పర్యాయం సార్వత్రిక సమ్మెకు ఐక్యసంఘటన సంసిద్ధం "ప్రజల కళాకాంక్షలతో ప్రతి ప్రభుత్వమూ ప్రారంభమౌతుంది అయితే ఘోష్ ప్రభుత్వం విషేదాలు రెచ్చించి హింసాకాండతో అంతం అయింది" అని ఆ ప్రతినిధి చెప్పారు

సోవియట్ చే కాస్మాస్ '105' ప్రయోగం

మాస్కో, డిసెంబరు 16

భూమిచుట్టూ తిరిగే రోక కాస్మాస్ ఉపగ్రహాన్ని నేడు సోవియట్ యూనియన్ ప్రయోగించింది. దీని పేరు 'కాస్మాస్ 105'. కాస్మాస్ 105 బాగానే పనిచేస్తున్నది 90 నిముషాలకు ఒకసారి భూమిచుట్టూ తిరుగుతున్నది ఈ పరిశోధనాలు భూమికి అతి సమీపంగా వచ్చినప్పుడు రెండింటిమధ్య దూరం 131 కిమీ అతి దూరంగా వున్నప్పుడు 200 కిమీ వుంటుంది

ఉత్తర వియత్నాం యోధులకు సోవియట్ శిక్షణ

మాస్కో, డిసెంబరు 17

అమెరికా విమానాలు దాడులు చేస్తున్నప్పటికీ లక్ష్యపెట్టక ఉత్తర వియత్నాం మిసిలీదళం సైనికులకు సోవియట్ సైనిక సలహాదారులు శిక్షణనిస్తున్నారని నేడు సోవియట్ రక్షణ మంత్రిత్వశాఖ పత్రిక 'రెడ్‌స్టార్' పేర్కొంది

"అమెరికా విమానాలు దాడులు చేస్తున్న సమయంలోనైనా వారే మా వియత్నాం స్నేహితులకు ఆహారాలు శిక్షణ నివ్వటమే మార్గేయం" అని ఆ సైనిక సలహాదారుల్లో ఒకరుచెప్పారని పత్రిక పేర్కొంది.

"నేనొక నిస్సంతోషిని" చరణ్ సింగ్ వ్యక్తీకరణ

తన రాజీనామాను తిరస్కరిస్తూ సంయుక్త విధాయక్‌దళ్ చేసిన తీర్మానంపై వ్యాఖ్యానించడానికి చరణసింగ్ నిరాకరించారు "నేనొక నిస్సంతోషిని" అని మాత్రం ఆయన చెప్పారు

తొలి వార్తలు

లక్నో, డిసెంబరు 17 యు యస్ ఐ పాలకపార్టీ అయిన సంయుక్త విధాయక్‌దళ్‌కు తన రాజీనామా అందజేయవలసిందిగా ఉత్తర

(మిగతా 3 వ పేజీలో)

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి రాజీనామాకు సంయుక్త విధాయక్ దళ్ తిరస్కృతి

లక్నో, డిసెంబరు 17

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ దళ్ నాయకత్వానికి సమర్పించిన రాజీనామాను సంయుక్త విధాయక్‌దళ్ సర్వసభ్య సమావేశం నేడు ఏకగ్రీవంగా తిరస్కరించింది.

సంయుక్త విధాయక్‌దళ్ సమావేశం ప్రారంభమైన వెంటనే చరణ్‌సింగ్ తన రాజీనామాను సమర్పించారు.

తన రాజీనామాకుగల కారణాలను వివరించవలసిందని ఆయన సమావేశంలో చెప్పారు.

రాజీనామాపై తక్షణంనిర్ణయం తీసుకొని పార్టీ(సంయుక్త విధాయక్‌దళ్) నాయకత్వ బాధ్యతమంది తనను వైదొలగనీయకు వలసిందిగా శ్రీ చరణ్‌సింగ్ కోరారు

రాజీనామాపై నిర్మొహమాటంగా తర్కించడానికి సభ్యులకు అవకాశమివ్వాలని శ్రీ చరణ్ సింగ్ సమావేశం గోనుండి చెప్పారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి శ్రీ రాంనరేష్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ చరణ్‌సింగ్ ముఖ్యమంత్రిపదవికి రాజీనామాను సమర్పించడం ఇదివరకు వ్యాయం జులై 31 న ఆయన సంయుక్త విధాయక్‌దళ్ సమన్వయ కమిటీకి తన రాజీనామాను అందజేశారు. దళ్‌లోని అన్నివర్గాలు ఎట్టి పట్టిన పరిస్థితిలో అన్నారు చరణ్‌సింగ్ రాజీనామాను ఉపసంహరించుకున్నారు.

దహా కేమీలో సైనిక తిరుగుబాటు

అధ్యక్షుడు సోగ్లో నిర్బంధం

కొటూ. (డహోమే) డిసెంబరు 17

దక్షిణాఫ్రికాలోని ఒక చిన్న దేశమైన డహోమీలో నేడు సైనిక తిరుగుబాటు జరిగి అధ్యక్షుడు క్రిస్టాఫ్ సోగ్లో పదవీ భ్రష్టుడు గావించబడ్డారు.

ఈ రక్తరహిత తిరుగుబాటుకు లెఫ్టినెంట్ కర్నల్ మాథ్యూ ఎరీ నాయకత్వం వహించారని పారిస్ వర్గాలద్వారా తెలుస్తోంది. 1965 లో జరిగిన సైనిక తిరుగుబాటులో ఈయనే సోగ్లోను కుదిపుకుంగా నిలిచారు.

ఈ మూడవ తిరుగుబాటు అనంతరం దేశంలో ఎన్నికలు జరుపుకుని లోగడ చేసుకున్న అంతర్జాతీయ ఒప్పందాలన్నిటినీ పాటిస్తుందని దహోమీ చెందిన మునపటి అధికారులు ఒక రేడియో ప్రకటన చేస్తూ పేర్కొన్నారు

రాజధానిలో క్రిందటిరోజు జరిగిన సమ్మె సందర్భంగా కొంతమంది ప్రదర్శనలు కాపాడే నిమిత్తం బ్యారక్ స్క్వాయిలో సైన్యం రాపించబడింది.

అయితే సమ్మె గడచిన శనివారం ఆగిపోయినా సైన్యం రాజధానిలోనే ఉండి ఈ తిరుగుబాటును సమర్థించింది. అధ్యక్షుడు సోగ్లో నిర్బంధింపబడ్డారు.

ఎడుబాల్క విధానాలవల్ల అసంతృప్తి ఈ తిరుగుబాటుకు కారణం అని తెలిస్తోంది.

15 మైళ్ళ పరాంతం భూమిపై పెద్ద గండి

కొయ్నా ప్రాంతంలో సోమవారంనాటి భూకంపం లో

కొయ్నానగర్, డిసెంబర్ 16

గత సోమవారంనాడు కోయ్నానగర్ పరిసరాల్లో సంభవించిన భూకంపంలో ఒకచోట సుమారు 15 మైళ్ళ పొడవున భూమి నిట్టనిలువుగా చీలింది.

కొయ్నా ప్రాంతానికు చెందిన కిసహాగర్ అనబడ్డ పెనుకతడ్డున ప్రారంభించి రెండు కొండలమధ్యగా వెళ్ళి, పాడుగనడి మండలం వరకు యిది వ్యాపించివుంది.

దొనాచివాడి అనే లోతట్టుగ్రామానికి చేరిన ఒక పత్రికా విలేకరుల బృందం పర్యటించి దీనిని చూచారు ఇది అడు అంగుళాల వెడల్పున సుమారు అడు అడుగుల లోతు వుంది.

గత వెడ్నెండుగా వచ్చిన స్వల్ప భూకంపంలోనే యీ నెర్రె ఏర్పడింది మొన్నటి భూకంపంలో యిది మరింత పెద్దదైంది.

భూగర్భ పరిశోధకులు దీనిని క్షుణ్ణంగా పరిశీలించి యేకోక నిర్ణయం తేల్చి చెప్పేవరకూ యీ ప్రాంతం జనావాసానికు యోగ్యమేనో కాదో నిర్ణయించడానికి వీలు కాదు అని రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ డి. యస్ దేశాయ్ పత్రికలవారికి చెప్పారు.

భూమి పగుళ్ళవారిని యీ ప్రాంతంలోని గ్రామాలను యింకా కాళీచేయలేదు తాము అనుకునిన ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నామని పోమవారంనాటి భూకంపంలో గుండెలు చెదిరిన పసిబిడ్డలు నేటివరకు వదిలా అన్నమైనా ముట్టడంలేదని గ్రామస్థులు పత్రికలవారికి చెప్పారు.

విద్యుత్కేంద్రం స్థితి

ఇక్కడి విద్యుత్కేంద్రం పరిస్థితిని పరిశీలిస్తున్న నిపుణుల బృందం, యింతవరకు యీ యూనిట్లను మొత్తంగా పని చేయించడం ఎప్పటికి సాధ్యమవుతుందో యిదమిద్దంగా చెప్పలేకపోతున్నది.

ఇంతకుముందు రెండు యూనిట్లను పని చేయించడం ఆరంభించారు. అందులో గుకు కుకవాల్లో, తిరిగి వాటిలో ఏదో లోపం కన్పించగా వాటిని నిలిపివేశారు.

హెచ్. యం. టి. పరిశ్రమ విస్తరణ పథకాలకు తిలోదకాలు

ఆర్థిక మాంద్యం దుష్ఫలితం

బెంగుళూరు డిసెంబరు 17

ప్రస్తుత ప్రణాళికా కాలంలో ఉద్దేశించిన తమ విస్తరణ కార్యక్రమాలన్నింటినీ ప్రభుత్వ యాజమాన్యంలోని హిందూస్థాన్ యంత్ర పరికరాల పరిశ్రమ యాజమాన్యం నాయకత్వం వేసింది

యంత్ర పరికరాల పరిశ్రమలో పంపకించిన ఆర్థిక మాంద్యమే ఇందుకు ప్రధాన కారణం నేడిక్కడ పత్రికలకు విడుదలచేసిన హెచ్. యం. టి వార్షిక నివేదికలో ఈ విషయం వెల్లడించబడింది.

హెచ్ యం. టి. గడియారాలు ఉత్పత్తిలోను కోతపెట్టినప్పటికీ యంత్ర పరికరాల నిల్వలు నిరాటంకంగా పెరిగాయి. 1966 ఏప్రిల్ అరంభం నాటికి రు 140 లక్షలు విలువచేసే నిల్వలున్నవి. అవి 1967 మార్చి 31 కి రు. 225 లక్షలకు పెరిగాయి.

బెంగుళూరు, పింజోర్ (హర్యానా) కలుపువెర్రి (కేరళ) హైదరాబాద్‌లో గల హెచ్.యం.టి కాలం మొత్తం ఉత్పత్తి శక్తిలో 80 శాతానికి మాత్రమే కొనుగోలు ఆర్డర్లు వస్తున్నాయి

ఉత్పత్తి, అమ్మకం పెరిగినప్పటికీ హెచ్ యం.టి కాలం నికర లాభం గత సంవత్సరం రు. 132 లక్షలయితే ఈ సంవత్సరం అది రు. 128 లక్షలకు పడిపోయింది.

ముడిసరుదార్లా ధరల పెరుగుదల, ఉద్యోగుల వేతనాలు, డి ఎ హెచ్చింపు యంత్ర పరికరాలకు ధరలు తగ్గడం ఇందుకు ప్రధాన కారణమని ఆ నివేదిక పేర్కొన్నది.

రూపాయి విలువ తగ్గింపు వలితంగా దిగుమతి సదరాల్లో ధరలు పెరిగాయని కూడా ఆ నివేదిక వెల్లడించింది. బెంగుళూరులో అగ్గిపెట్టెలు తయారీ కర్మాగారానికి కలుపువెర్రి, హైదరాబాద్ గాజులకు అవసరమైన కొన్ని యంత్రాలను సరఫరా చేయడం మానివేయడం క్రింద తీసుకున్నవని.

రూపాయి విలువ తగ్గింపు వలితంగా వాటికి అధిక రేటు చెలించవలసి వచ్చిందనికూడా హెచ్ యం. టి వార్షిక నివేదిక వివరించింది.

మరో ప్రత్యేక వాయువుల వద్దకి వెల్లించవలసిన విదేశీ రుణాలు రు 74 లక్షలు పెరిగాయి.

రూపాయి విలువ తగ్గింపు అనంతరం విదేశీ సరఫరాదారులు రుణాలను వడ్డీతో చెల్లించవలసిన వ్యయం 57 శాతం పెరిగింది.

హెచ్. యం టి. పరికరాల అమ్మకంపై తిరిగి ముందర పన్నుతంచేసే పోకడ్యాన్ని కలిగించుటలో భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంక్ వివరించింది. దాని ప్రధానం వ్యాప్తిగా అమ్మకాలపై నున్నదని పేర్కొన్నది

హెచ్ యం. టి పరిశ్రమ తీవ్ర మాంద్యాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ గడియారాల తయారీ ఎథాలం మాత్రం పురోగమిస్తున్నది.

హెచ్ యం. టి గడియారాల ఫ్యాక్టరీ వార్షిక ఉత్పత్తి లక్షం గడియారాలకు పెరగగలదని భావించబడుతున్నది. అంటే ప్రస్తుత ఉత్పత్తికి దాదాపు రెట్టింపు అవుతుంది.

తక్కువ ప్రణాళికా కాలంలో గడియారాల ఫ్యాక్టరీని ఏర్పరచడం చేయడానికి ఆమోదించవలసిందిగా హెచ్. యం. టి యాజమాన్యం కేంద్రాన్ని కోరింది.

(యు. ఎన్. ఐ.)

కలకత్తా విద్యార్థుల సార్వత్రిక సమ్మె నేడే

పోలీసు హింసాకాండకు నిరసనగా; 10 విద్యార్థి సంఘాల పిలుపు

కలకత్తా డిసెంబరు 17

విద్యాసంస్థ నిబంధనలను ఉల్లంఘించి కలకత్తాలోని ఉత్తర్ పరా కళాశాలలోనికి ప్రవేశించి దారుణ హింసాకాండకు ఒడిగట్టిన పోలీసు దుష్కృత్యాలకు నిరసనగా రేపు విద్యార్థులందరూ సార్వత్రిక సమ్మె జరుపవలసిందిగా 10 కేంద్ర విద్యార్థి సంఘాలు నేడు విజ్ఞప్తి చేశాయి

నిన్నటిరోజున పోలీసులు ఉత్తర్ పరా కళాశాలలోని ఆవరణలో ప్రవేశించి నానా విధంగా దాడి జరిపారని, అందులో విద్యార్థులు ప్రొఫెసర్లు, ఉద్యోగులు గాయపడ్డారని ఆ 10 సంఘాల నాయకులు పత్రికా ప్రకటనలో తెలిపారు.

అన్ని కళాశాలలను రేపు పెద్దమొత్తం నరసు జరుపవలసిందిగా డిసెంబరు 20 న జాతీయోద్యమ ఉద్యమంలో పాల్గొనేందుకు కలకత్తావిశ్వవిద్యాలయం వద్ద వేలసంఖ్యలో హాజరుకావలసిందిగాను ఆ సంఘాల విద్యార్థులను కోరాయి.

ధర్మవీరతో ఘోష్ భేటీ

కలకత్తా డిసెంబరు 17

పశ్చిమబెంగాల్ గవర్నర్ ధర్మవీర నేడు ఢిల్లీనుండి తిరిగివస్తున్న వెంటనే ముఖ్యమంత్రి శ్రీ పి సి ఘోష్ ఆయనను కలుసుకున్నారు.

స్పీకర్ శ్రీ విజయకుమార్ బెనర్జీ రూలింగ్ పరిశీలించి ఏర్పడ్డ రాజకీయ పరిస్థితి పరిష్కార మార్గాలు గురించి ఘోష్ గవర్నర్‌తో చర్చించినట్లు తెలియవచ్చింది.

విశాలాంధ్ర

అధికార భాషా సవరణబిల్లు

హిందీని అధికార భాషగా అన్ని రాష్ట్రాలు బచ్చికంగా స్వీకరించేవరకు ఇంగ్లీషును కూడా అనుసంధాన భాషగా కొనసాగించడానికి అవకాశమిచ్చే అధికారభాషా సవరణబిల్లును, తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది

ఈ బిల్లువలన హిందీయేతర రాష్ట్రాలు కేంద్రంతోనూ హిందీ రాష్ట్రాలతోనూ ఇంగ్లీషులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపవచ్చు హిందీ అనువాదాలు జోడించాలనే నిర్బంధం లేదు. యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్ పరీక్షలు 1968 అక్టోబరు నుండి ప్రారంభించి రాజ్యాంగ చట్టంలో గుర్తించిన 14 ప్రాంతీయ భాషలలోనూ క్రమంగా జరుపబడుతాయి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు హిందీ ఇంగ్లీషు భాషలలో ఏ ఒక భాష వచ్చినప్పటికీ అర్హత ఉంటుంది కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలలో కూడా రెండు భాషలు వినియోగించుకోవచ్చు హిందీ రాష్ట్రాల వారుమాత్రం హిందీయేతర రాష్ట్రాల వారితో ఉత్తర ప్రత్యుత్తరాలను హిందీలోనే జరుపవచ్చు వారికి ఇంగ్లీషు అనువాదాలను జోడించాలి

అంటే ఆవరణలో హిందీని బచ్చికంగా అంగీకరించని వారికి ఇంగ్లీషు; ఇంగ్లీషును వాడదలచుకోని వారికి హిందీ వాడుకొనడానికి ఈ బిల్లు అవకాశం యిస్తుంది ఇందువలన ఏ ఒకరిమీద బలవంతంగా ఈ రెండు భాషల్లోను ఏదీ రుద్దబడే అవకాశంలేదు

హిందీ, హిందీయేతర ప్రాంతాలవారికి ఉభయులకు గల అనుమానాలను, అపోహలను ఈబిల్లు తొలగించుతున్నట్లు పైకి కనుపించినప్పటికీ ఈ బిల్లుకు సారధ్యం వహించిన హోమ్‌మంత్రి శ్రీ చవాన్ అంగీకరించినట్లు హిందీయేతర ప్రాంతాలవారికి ప్రస్తుతం గల అనేక అసౌకర్యాలు తొలగవు

హిందీ ప్రాంతాల విద్యార్థులకు మాతృభాష, అధికారభాషహిందీ ఒక్కటే. అందుచే వారు ఒక్కభాష నేర్చుకుంటేచాలు కాని హిందీయేతర ప్రాంతాల విద్యార్థులు మాతృభాష ప్రస్తుతం బోధనా భాషగా ఉన్న ఇంగ్లీషు అధికారభాష హిందీ-మూడుభాషలు నేర్వాలి యూనియన్ పబ్లిక్ సర్వీసు పరీక్షలలో హిందీప్రాంతాల విద్యార్థులు మాతృభాష హిందీలోనే ప్రవేశపెట్టడం సౌకర్యం పొందుతారు కేంద్రంలో ఉద్యోగాలు కావాలంటే హిందీయేతర విద్యార్థులు మాతృభాషతోబాటు ఇంగ్లీషు లేదా హిందీ విధిగా నేర్వాలి హిందీ ప్రాంతాలవారికి ఈ అదనపు శ్రమ అక్కరలేదు అందుచేత వారి ఆధిపత్యం కొనసాగుతుందనే అనుమానాలు ఇతర ప్రాంతాలవారికి ఉండటం సహజం

అందుచేత బహుభాషలుగల మన దేశంలో హిందీతో సహా అన్ని ప్రాంతీయ భాషలకు సమాన హోదా యిచ్చి, అన్నిటిని అధికార భాషలుగా గుర్తించిననాడే భాషా సమస్యలో హెచ్చుతగ్గులు, అనుమానాలునివృత్తికావడానికి అవకాశముంటుంది అన్నిప్రాంతీయభాషలను అధికార భాషలుగా గుర్తించి, యూనివర్శిటీ విద్యవరకు ప్రాంతీయ భాషలలోనే బోధించుతూ దక్షిణాదివారు హిందీని, ఉత్తరాదివారు దక్షిణాదిభాషలలో ఒక దానిని నేర్చుకొనడం ద్వారానే ఇటు ప్రాంతీయభాషలు, అటు హిందీకూడా అభివృద్ధి చెందడానికి, క్రమంగా హిందీని జాతీయభాషగా అందరూ గుర్తిందడానికి వీలుపడుతుంది

అదే విధంగా పార్లమెంటులో తమ తమ మాతృభాషలలోనే సభ్యులు మాట్లాడే అవకాశం యిచ్చి, ఏకసమయంలో అన్నిభాషలలోకి అనువాదంచేసే ఏర్పాటు బదులు హిందీ రాని సభ్యులు విదేశీభాష విదేశీభాష అయిన ఇంగ్లీషు భాషలోనే ఇంకా మాట్లాడవలసిన పరిస్థితి ఉండటం సిగ్గుచేటు

రాజ్యాంగ చట్టం 8 వ షెడ్యూల్‌లో పేర్కొన్న 14 భాషలను అధికార భాషలుగా గుర్తించాలన్న డి ఎమ్ కె సవరణ, ఈ అన్ని భాషలలోనూ పార్లమెంటులో మాట్లాడే అవకాశం ఉండాలని కమ్యూనిస్టు సభ్యులు ప్రతిపాదించిననవరణ త్రోసివుచ్చబడినవి. హిందీ భాషా ప్రాంతాలవారికి నేడు సర్వీసు కమిషన్ పరీక్షలలోను, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలోను ఉండే అదనపు సౌకర్యం. ఆధిక్యతల దృష్ట్యా కేంద్ర ఉద్యోగాలను జనాభా ప్రాతిపదికపై రాష్ట్రాల వారీ కోటాలు నిర్ణయించాలనే సూచనను కూడా ప్రధాన మంత్రి హోమ్‌మంత్రి, చాలా విపత్కరమయినదంటూ వ్యాఖ్యానంచేసి త్రోసివేశారు.

ఆర్థిక పారిశ్రామికాభివృద్ధిలో నేడు ప్రాంతీయ అసమానత్వం ఎటువంటి చెడ్డ ఫలితాలను కలిగిస్తున్నదో, భాషా విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించుతున్న అశాస్త్రీయ వైఖరి కూడా అటువంటి దుష్పరిణామాలకే దారితీస్తున్నది.

ప్రస్తుతం లోక్‌సభ ఆమోదించినచట్టం, భాషా సమస్య వెనుక గల వివాదాన్ని తాత్కాలికంగా వాయిదా వేయించ గల్గుతుంది కాని శాశ్వతంగా పరిష్కరించలేదు హిందీయేతర రాష్ట్రాలు ఇంకా చాలకాలం ఇంగ్లీషునే అంటిపెట్టుకొని ఉండే దుస్థితి అనివార్యం చేస్తుంది హిందీని జాతీయ భాషగా అనుసంధాన భాషగా అన్ని ప్రాంతాలవారు మనస్ఫూర్తిగా అంగీకరించే రోజును మరింత దూరానికి నెడుతుంది

హిందీతోసహా, దేశభాష లన్నిటికి సమాన హోదా యివ్వడం ద్వారా, జాతీయ భాషగాఉండే స్థాయికి హిందీని వికసింప జేయడం ద్వారా మాత్రమే ఇంగ్లీషు స్థానంలో హిందీని అన్ని భాషా ప్రాంతాలవారు బచ్చికంగా అంగీకరించే సత్వర పరిణామం సంభవం.

కేంద్ర పార్లమెంటరీ బోర్డుసమావేశానికై

పంచమరి తహతహ

ఘోష్‌తో మిశ్రమప్రభుత్వం ఏర్పాటు సమస్యపై చర్చించేందుకు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

ఎల్చిన బెంగాల్ డా॥ పి సి ఘోష్ నాయకత్వాన నున్న ప్రోగ్రెసివ్ డిమోక్రటిక్ ఫ్రంట్‌తో కలిసి మిశ్రమ ప్రభుత్వం యేర్పాటుచేసే విషయం నిర్ణయించేందుకు కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశం త్వరలో పిలవాలని రేపు యిక్కడికి రానున్న అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్‌ను పశ్చిమబంగ కాంగ్రెస్ నాయకులు కోరనున్నట్లు తెలుస్తున్నది ఈ విషయంలో అతుల్య ఘోష్ చొరవ తీసుకుంటారని గూడా భావించబడుతున్నది

ఈ విషయమై ఒకవేళ ఆలస్యం జరిగితే పరిస్థితి సీరియస్‌కాంగ్రెస్ వారుకలం అనుకుంటున్నట్లు తెలుస్తున్నదని యునైటెడ్ ఫ్రంట్ వర్గాలన్నాయి

మురార్జీతో ధర్మవీర భేటీ

ఇవిఇలావుండగా ఉపరాష్ట్రపతి శ్రీ మురార్జీ దేశాయ్‌ని బెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీర కలుసుకొని బెంగాల్ పరిస్థితిని మొదలగువిషయాలు హోంమంత్రితోచర్చించినట్లూ ఆయన తెలుసుకున్నాడు.

గవర్నర్ శ్రీ ధర్మవీర త్వరలో బెంగాల్ రాష్ట్ర శాసనసభ సమావేశాన్ని పిలవడానికి చొరవ తీసుకోవచ్చునని తెలుస్తున్నది

ప్రజాస్వామ్యం పై కాంగ్రెసు వాడికి తీవ్ర ప్రతిఘటన

డాక్టర్ గౌడ్ హెచ్చరిక

హైదరాబాదు, డిసెంబరు 16

హైదరాబాదు ఎలక్ట్రిక్ కమ్యూనిస్టుపార్టీ అరవ మహాసభ నేటి నాయంత్రం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైంది.

కార్యాలయ ప్రాంగణాన్ని ఎర్రజెండాలతో అలంకరించారు అదే స్థలంలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు శ్రామిక ప్రజల సమైక్యతకై కార్మికవర్గ రాజకీయ పార్టీగా హైదరాబాదు నగరంలో కమ్యూనిస్టుపార్టీకి గల విప్లవ చరిత్రను గౌడ్ తన ప్రసంగంలో ఉగ్గడించారు

భూస్వామ్య, విదేశీ విరోధశక్తులకి వ్యతిరేకంగా తెలంగాణా ప్రజల వీరోచిత పోరాటపు పుక్కలంలో భాగంగానే కార్మిక విద్యార్థి పోరాటాలు నాయకుడిగా ప్రారంభమైన కమ్యూనిస్టుపార్టీ పతాకక్రింద యీ నాడు రాజధానిలోని అధికసంఖ్యాక కార్మిక వర్గం సంఘటితమైనదని పేర్కొన్నాడు. ఈ నాడు తన గుత్తాధిపత్యాన్ని కోల్పోయిన కాంగ్రెసు ప్రజాస్వామ్యంపై విరుచుకుపడి ప్రారంభించిన దేశ రాజకీయ వాతావరణంలో ఈ మహాసభ జరుగుతోందని అన్నివిధాలా పేర్చున్న కాంగ్రెసు పాలకులు ఎంతన్ని, ప్రజా ఉద్యమాలను ఎదుర్కొనవలసివుంటుందని హెచ్చరించాడు

సభాకార్యక్రమ నిర్వహణకు శ్రీయుతులు యస్ సత్యనారాయణరెడ్డి వి యస్ ఎస్, రాజా ఎ ఆర్, దేవరాజులను అధ్యక్షవర్గంగాను శ్రీయుతులు మల్లెం మోహనయ్యశ్రీ మహేంద్ర, మోహన్‌సింగ్, అంజోక్‌రావు, ప్రభాకరరెడ్డి నాగేశ్వరరావు రాములు, రజాక్, రహీంలను సారథ్య వర్గంగాను ఎన్నుకొన్నారు.

రాష్ట్రసమితి కార్యదర్శి శ్రీ యస్. రాజశేఖరరెడ్డి ప్రతినిధుల సమావేశాన్ని ప్రారంభించారు దేశంలో గత ఎన్నికల తర్వాత వచ్చిన ఆర్థిక, రాజకీయ పరిణామాలను అయన వివరించాడు

శ్రీ అబ్దుల్ మొహిదీన్ కార్యదర్శి నివేదిక సమర్పించారు

సుమారు 100 మంది ప్రతినిధులు పాల్గొనుచున్నయీ మహాసభకు కోటాలుకలుగుతుంది

స్వప్రయోజనాల సాధనకు పంజాబ్ పోలీసు శాఖలో కాంగ్రెసుపార్టీ అక్రమ జోక్యం

మెహర్‌చంద్ మహాజన్ కమిషన్ నివేదికలో వెల్లడి

చండీఘర్, డిసెంబరు 17

పంజాబ్‌లో పాలకపార్టీ అయిన కాంగ్రెస్ తన స్వప్రయోజనాలు సాధించుకొనడానికి పోలీసులను ఉపయోగించుకొన్నదని రాజకీయజోక్యం ఫలితంగా, పంజాబ్‌లోని పోలీసుశాఖలో నిరుత్సాహం కలిగిందని దాని కార్యకలాపాలకు తీవ్రంగా దెబ్బ తగిలిందని మెహర్‌చంద్ మహాజన్ కమిషన్ తన నివేదికలో తెలియజేసింది. 1961 లో మహాజన్ అధ్యక్షుడుగా యీకమిషన్ను నియమించారు

ఇందులో మొత్తం 16 మంది సభ్యులున్నారు 1962 లో యీ నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించబడింది అయితే తర్వాత వచ్చిన కాంగ్రెసు మంత్రివర్గం దీనిని ప్రకటించడానికి నిరాకరించాయి

ఇటీవల యీ నివేదికను రాష్ట్ర శాసనసభకి సమర్పించారు.

ఈ నివేదికలో యింకా యీ విధంగా తెలియజేయబడింది

రాజకీయపార్టీలు ప్రత్యేకంగా సాంఘికపార్టీ అయిన కాంగ్రెస్ శాసనసభలో గానీ లేక బయటగానీ తమ అధికార ప్రయోజనాల సాధనకు పోలీసుల కార్యకలాపాలలో ఇతోధికంగా జోక్యం చేసుకున్నాయని కమిషన్ ముందు యివ్వబడిన సాక్ష్యంలో తేలింది.

రాజకీయ వాదులు, పోలీసుస్టేషన్‌లకు విన్నపాలు చేసి తనకు శత్రువైన అమాయకుడుమీద రిపోర్టులు తీసుకోవలసిందిగా స్టేషన్‌లోవుండే అధికారిపై తమ పలుకుబడిని ఉపయోగించుకోవడానికి వయత్నించారనికూడా అనేకమంది చెప్పారు

తమ ప్రయోజనాలు సాధించుకోవడానికి అసిస్టెంటు సబ్ ఇన్‌స్పెక్టర్, యితర అధికార్లను రాజకీయ నాయకులు లంచాలు యిచ్చారని తుజా వున్నది.

తాము పాంపిక సేవకులుమని చెప్పుకొనే కొన్ని రాజకీయేతర సంస్థలు పోలీసులకు సాయపడినట్లు తెలుస్తున్నదని సాక్ష్యం వున్నాయి.

బెంగాల్‌లో పోలీసు మూకల దారుణ హింసాచర్యలు

కలకత్తా, తదితర ప్రాంతాలలో పర్యటించిన పార్లమెంటు సభ్యుల బృందం వెల్లడి

కలకత్తా డిసెంబరు 16

బెంగాల్‌లో ఐక్యసంఘటన ప్రభుత్వ రద్దు అనంతరం పోలీసుల అమానుష కృత్యాల వార్తలను గురించి వాస్తవాలను తెల్సుకునేందుకు కలకత్తాలోనూ, పరిసర ప్రాంతాలలోనూ పర్యటించిన పదముగురు సభ్యులతోకూడిన పార్లమెంటు సభ్యులబృందం "పి. సి. ఘోష్ ప్రభుత్వ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న ప్రజలపై పోలీసులు అమానుష చర్యలకు పెద్ద ఎత్తున హింసాకాండకు ఒడిగట్టారని" స్పష్టంగా పేర్కొన్నది

మేము అనేక ప్రాంతాలను దర్శించాం. ఆ ప్రాంతాలలోని పరిస్థితులకు 'తీవ్రమైన కలవరపాటు' అని పేర్కొనడం మాత్రమే సమంజసం" అని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గం కలకత్తాలోనూ పరిసర ప్రాంతాల్లోనూ పర్యటించింది ఈప్రతినిధివర్గంలో వివిధ పార్టీలకుచెందినవారూ ఇందులోవున్నారు.

ఈ ప్రతినిధివర్గానికి కమ్యూనిస్టు నాయకులు శ్రీ హిరేన్ ముఖర్జీ నాయకత్వం వహించారు. ఈ ప్రతినిధి వర్గంలోని మిగతా సభ్యులు శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం (ఇండి) యూపీఎస్‌గుప్తా (కమ్యూ) ఎన్ పి పటక్రి (ఇండి) (బిజెపి) పి ఉదార్ (ఆర్ యస్ పి.) సయ్యద్ ఇద్రిస్ అలీ (ఇండి) మహమ్మద్ ఇస్మాయిల్ (ముస్లింలీగ్) చిత్తరాయ్ (సోషలిస్టు యూనిటీ సెంటర్) చిత్తబోస్ (ఫార్వర్డ్‌బ్లాక్) రామ్ అవతార్ శాస్త్రి (కమ్యూ) రాజేష్ మోహన్ (మార్క్సిస్టు) జ్యోతిర్మయి మోహన్ (మార్క్సిస్టు) మహమ్మద్ ఇస్మాయిల్ (మార్క్సిస్టు)

బెంగాల్‌లో తమ ఎర్కదనను ముగించుకొని ఢిల్లీకి వెళ్ళిపోయే ముందుగా కమ్యూనిస్టు నాయకులు శ్రీ హిరేన్ ముఖర్జీ, ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, మహమ్మద్ ఇస్మాయిల్ (ముస్లిం లీగ్) సంయుక్తంగా ఎత్తికొగోషి జరుపుతూ 'ఐక్యసంఘటన ప్రభుత్వంలో సానుభూతి కల్గివున్నారని అనుమానంగల ప్రజలపై పోలీసులు ఒక ఎత్తుకు మించి కక్షసాధింపు పాల్పడుతున్నారని కన్పిస్తున్నది' అని పేర్కొన్నారు.

శ్రీ అజయ్ ముఖర్జీ ఎత్తుక్యాన్నిరద్దుచేసిన తమపరి రెండురోజుల్లోకలకత్తాలోనూ యితరప్రాంతాల్లోనూ పోలీసులు ఉన్మత్తులవిడిగా పౌరుల్లో హింసాకాండలకు దిగారన్నారు. గురించి దాన్తబాలను పరిశీలించేందుకు వచ్చామని ప్రతినిధి వర్గం తరపున వారు తెలియజేశారు 'ఈ విధంగా పోలీసులు క్రూరకరంగా వ్యవహరించి వుంటారని మేము కొంత కన్నులేకపోయాం అని వారు పేర్కొన్నారు'

ఐక్యసంఘటన ప్రభుత్వంలోని ఇరిగేషన్ మంత్రి, కమ్యూనిస్టు నాయకులు, శ్రీ విశ్వనాథ ముఖర్జీ జైలులో నిర్బంధించబడి వున్నారని అయనను చూసేందుకు తమకనుమతికావాలని అనుమతివ్వలేదని వారు దేశంలో గత ఎన్నికల తర్వాత వచ్చిన అస్థిర, రాజకీయ పరిణామాలను అయన వివరించాడు

శ్రీ అబ్దుల్ మొహిదీన్ కార్యదర్శి నివేదిక సమర్పించారు

సుమారు 100 మంది ప్రతినిధులు పాల్గొనుచున్నయీ మహాసభకోటాలుకలుగుతుంది

బెంగాల్‌లో మధ్యంతర ఎన్నికలు జరపాలి

రిపబ్లికన్ పార్టీ కేంద్ర కార్యవర్గం డిమాండ్

పాట్నా డిసెంబరు 16

ఎల్చిన బెంగాల్‌లో రాష్ట్రపతిపాలనను వెంటనే పెట్టి త్వరలో మధ్యంతర ఎన్నికలు జరపాల్సిందిగా భారత రిపబ్లికన్‌పార్టీ కేంద్ర కార్యవర్గం నేడు ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది.

రెండు రోజులపాటు జరిగిన ఈ సమావేశం నేడు పూర్తయింది.

బెంగాల్ గవర్నర్ తర్కను కార్యవర్గం అభినందించింది.

పరోక్ష తీర్మానంచేస్తూ వ్యవసాయక తదితర ముఖ్యవిషయాలకు అవసరమైన చిట్టాలు ఇచ్చినిమిత్తం రాష్ట్రాలు పోలీసుల అకృత్యాలను గురించి వివరించనున్నట్లు తెలియచున్నది 'ప్రజాస్వామ్య రక్షణకు ప్రజల స్వతంత్రతన్యాన్ని పరిరక్షించేందుకు మేము కృషిచేయగల్గినదంతా చేస్తాం' అనివారు పేర్కొన్నారు.

పత్రికా గోష్ఠిలో శ్రీ హిరేన్ ముఖర్జీ మాట్లాడుతూ అయా వ్యక్తులలో మాట్లాడి పేర్కొనిన సాక్ష్యాలను, ఇతర సమాచారాన్ని బట్టిచూస్తే పరిస్థితిలో ఇంతవరకు ముమ్మరమయిన రీతిలో పోలీసుల అకృత్యాలు దిగినట్లు స్పష్టమవుతుందని అన్నాడు

పోలీసుల ప్రజలపై ఎగతాళితో జరిపిన దౌర్జన్యకర్యలు బిటిస్ పాలనలో జరియన్ వాలాబాగ్‌లో అమాయక ప్రజలపై పోలీసులు జరిపిన హింసాకర్యలను గుర్తుకు తెస్తున్నాయి అన్నాడు.

ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని బలపరుస్తున్నారని అనుమానాలకి గురైన వారందరిపైనే ప్రస్తుతబెంగాల్ ప్రభుత్వంకక్షతో వ్యవహరిస్తున్నదని అంశంపై ప్రతినిధివర్గ సభ్యులు ఏకాభిప్రాయాన్ని కల్గివున్నారని శ్రీ హిరేన్ ముఖర్జీ చెప్పాడు.

అమాయక ప్రజలను విచ్చలవిడిగా కాల్చేందుకు సరియైన కారణాలేమీ లేవని ప్రజల ఆస్తులు దోచివేసేందుకు, విధ్వంసకారుకతంగా అధిక సంఖ్యలో అర్థబలాలను చేందుకు వృత్తులను, స్త్రీలను చిన్నపిల్లలను వాడు ఏ పాపమూ ఎరుగనిదే దారుణకాండకు పోలీసులు పోలీసులకు పూనుకున్నవి కల్పించబడింది అని అయనతన్నాడు

రాజకీయనాయకులు, ప్రజలను, భయభ్రాంతులను చేసేందుకు స్థానిక కాంగ్రెస్ నాయకులిచ్చిన ఆదేశాలను పురస్కరించుకొని పోలీసులు హింసాకాండలకు ఒడిగట్టినట్టు మరుసటి రోజు పత్రికలు వెలువరించిన వాస్తవాలు తమకు లభించాయని శ్రీ హిరేన్ ముఖర్జీ చెప్పాడు.

యూనివర్శిటీ రెక్టార్ సాక్ష్యం

జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయ రెక్టార్ పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గం ఎదుట సాక్ష్యమిస్తూ, పోలీసులు విశ్వవిద్యాలయ ఆవరణలో ప్రవేశించి, విద్యార్థులను కొట్టారని తెల్పారని శ్రీ ముఖర్జీ వెల్లడించాడు కలకత్తా విశ్వవిద్యాలయ అధ్యక్షుడుగా ఆయన పోలీసులు ప్రవేశించి దాన్నాయకులు ప్రయోగించినట్లు తెల్పే సాక్ష్యాన్నికూడా తాము పరిశీలించగలమని అయన చెప్పాడు

రాష్ట్రపతికి కలకత్తా విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ టెలిగ్రామ్

కలకత్తా విశ్వవిద్యాలయ విద్యార్థిసంఘం రాష్ట్రపతి జాకీర్‌హుసేన్‌కు ఒక తంతి సందేశం రాష్ట్ర గవర్నర్ శ్రీ ధర్మవీరను పదవినుండి తొలగించి, ప్రస్తుత హోమ్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయవలసిందిగా కోరాడు

శ్రీ సుదర్శన్ అస్తమయం

సుప్రసిద్ధ హిందీ రచయిత

బొంబాయి, డిసెంబరు 17

సుప్రసిద్ధ హిందీ రచయిత పండిత సుదర్శన్ నేటిక్కడ కాలధర్మం చెందాడు. అయన వయస్సు 71 సంవత్సరాలు అయన కొన్ని రోజులనుండి అస్వస్థతతో వున్నారు.

కార్యక్రమానికి కట్టుబడేటు హామీ

బీహారు ముఖ్యమంత్రికి కమ్యూనిస్టు మంత్రుల లేఖ

పాట్నా, డిసెంబరు 16

అంగీకృత ఐక్యసంఘటన కార్యక్రమంలోని 33 అంశాల కార్యక్రమాన్ని బీహారు ఐక్యసంఘటన ప్రభుత్వం ఉల్లంఘించినపక్షాన అందుచేత ఐక్యసంఘటనలోని అన్ని పార్టీలు ఆ కార్యక్రమానికి కట్టుబడివుండేట్లు తిరిగి హామీ తీసుకోవాలనీ లేక పోతే ప్రత్యంతర ఎన్నికలకు సిద్ధపడుతుందనీ బీహారు ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్‌సిన్హాకు కమ్యూనిస్టుమంత్రులు శ్రీ ఇంద్రదీప్‌సిన్హా శ్రీ చంద్రశేఖర్‌సింగ్, మరో ఇద్దరు కమ్యూనిస్టేతర మంత్రులు నేడొక సంయుక్త లేఖలో తెలియజేశారట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

తీగోను రాష్ట్ర ప్రత్యేక రాజకీయ పరిస్థితులపై రెండు రోజులపాటు కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సమావేశాలు జరగనున్నట్లు తెలిసింది. సమితి సమావేశం నేడే పూర్తయింది

ఈతకోసం వెళ్ళిన ఆస్ట్రేలియా ప్రధాని అదృశ్యం

పోర్టు (ఆస్ట్రేలియా) డిసెంబరు 17

విశ్రాంతికోసం తన బంధువులతో నేడిక్కడకు వచ్చిన ఆస్ట్రేలియా ప్రధాని హెరాల్డ్ హోల్ట్ (61) సముద్రంలో యీత కోసం దుమికి అదృశ్యమైనట్లు తెలుస్తోంది

వందమంది నావికులు ప్రధానిబదులుతీసి కోసం యీ సముద్రతీర ప్రాంతంలో గాలిస్తున్నారు.

హెలికాప్టర్ అడుగు మీదుగా మరో నలుగురు మాత్రమే వెళ్ళారు, వారి ఆచూకీ కూడా తెలియనివస్తలేదు

పంజాబ్‌లో మధ్యంతర ఎన్నికలకై డిమాండ్

జనసంఘ్ కార్యవర్గంచే

లూధియానా, డిసెంబరు 17

పంజాబ్ విధాన సభను రద్దుచేసి రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు జరిపించాలని పంజాబ్ జనసంఘ్ కార్యవర్గం వ్యాకరణంలో ఒక తీర్మానంచేస్తూ డిమాండ్ చేసింది.

పంజాబ్, హర్యానా రెండింగాలలో ప్రజాభిప్రాయం చూచిన్నూ కాంగ్రెసేతర ప్రభుత్వాలిచ్చి కుట్రలతో పడగొట్టినందుకు కాంగ్రెస్ హైకమాండ్‌ను కార్యవర్గం విరసించింది

పంజాబ్ పి. సి. సి. ఎన్నికలు పూర్తి

చండీఘర్ డిసెంబరు 17

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడుగా విజేందర్‌సింగ్ నేడు మరలా ఎన్నుకోబడ్డాడు 103 ఓట్ల మెజారిటీతో అయన ప్రతిపక్షనాయకుడు ఓడించాడు. ఉపాధ్యక్షుడుగా శ్రీ గుర్బంతసింగ్ కోరికారిగా శ్రీ మోహన్‌సింగ్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ పట్టం తానుపిళ్ళై కేరళ పర్యటన

తిరువనంతపురం, డిసెంబరు 17

కేరళలో 10 రోజులపాటు పర్యటించడం కోసం ఆంధ్ర గవర్నరు శ్రీ పట్టంతానుపిళ్ళై ఈ ఉదయం ఇక్కడకు చేరుకున్నారు

అయనతోపాటు అయన భార్యకూడ వున్నారు.

పార్టీ మహాసభకు ఆయా రాష్ట్రాల ప్రతినిధుల కోటా

న్యూఢిల్లీ, డిసెంబరు 8

1963 ఫిబ్రవరి 7 నుండి 15 వరకు బీహారు రాష్ట్రరాజధాని నగరమైన పాట్నాలో జరిగే భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభకు ఆయారాష్ట్రాల నుండి పార్టీ నిర్మాణం ప్రాతిపదికపై ఈ క్రింది విధంగా ప్రతినిధులు హాజరుకావచ్చునని డిసెంబరు 4 నుండి 11 వ తేదీ వరకు ఢిల్లీలో జరుగ వెళ్లనున్న జాతీయ సమితి నిర్ణయించింది.

250 మంది సభ్యులకు ఒక ప్రతినిధి ప్రాతిపదికపై ప్రతినిధుల సంఖ్య నిర్ణయించబడింది.

ప్రతిరాష్ట్రం నుండి కనీస ప్రతినిధుల సంఖ్యం 8గా నిర్ణయించబడింది.

ఏరాష్ట్రనుండికూడా ప్రతినిధులసంఖ్యలో నాలుగవవంతు మాత్రమే పార్టీ ప్రతినిధులు మహాసభకు హాజరుకావచ్చు.

ఆయా రాష్ట్రాలకు కోటాలు: ఆంధ్ర: 104 అస్సాం 20 బీహార్ 101, కేరళ 8, గోవా 3, గుజరాత్ 8: హిమాచల్‌ప్రదేశ్ 8: హర్యానా 8, కాశ్మీర్ 8; కర్నాటక్ 8; కేరళ 85; మణిపూర్ 8; మహారాష్ట్ర 45, మధ్యప్రదేశ్ 12, ఒరిస్సా 16; పంజాబ్ 38, రాజస్థాన్ 10; తమిళనాడు 74; త్రిపుర 8 ఉత్తర ప్రదేశ్ 88, పశ్చిమబెంగాల్ 71, కేంద్రం 1 +2 .

కేంద్రం సూచనపట్ల 7 రాష్ట్రాల నిరాకరణ

మంత్రిత్వ శాఖల విలీనంపై

న్యూఢిల్లీ డిసెంబరు 17

రాష్ట్రాలలోని వ్యవసాయ, సహకారాభివృద్ధి నీటిపారుదల మంత్రిత్వశాఖలను ఒక మంత్రికిందికి తీసుకురావాలన్న కేంద్రం సూచనను మద్రాసు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ గుజరాత్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, గోవా దయ్యూ డామన్‌లు, 7 రాష్ట్రాలూ వ్యతిరేకించాయి.

ఆంధ్రప్రదేశ్ బీహార్ మైసూరు, నాగాలాండ్ రాష్ట్రాలు ఈ సూచనను ఇంకా పరిశీలిస్తున్నాయి

పైన పేర్కొన్న మూడు శాఖలు పరస్పరం అతి సన్నిహితమైనవి కావటంచేత వాటివిలీనంచేస్తే ఒకమంత్రి ఆధ్వర్యంలోను నిర్వర్తించడం అత్యంత శ్లేష్టం అని కేంద్ర సూచనను తిరస్కరిస్తున్న రాష్ట్రాలు పేర్కొన్నాయి.

పరిపాలనాపరమైన రాజకీయ దృష్ట్యాగాని ఆ శాఖల ఏకీకరణం ఉత్తమమైనదికాదని మద్రాసు ప్రభుత్వం పేర్కొంది.

మహాజన్ రిపోర్టును తిరస్కరించాలి

కేరళ ఎస్.ఎస్ పి డిమాండ్

త్రిచూర్, డిసెంబర్ 17

కేరళ మైసూర్ సరిహద్దు వివాదం విషయంలో మహాజన్ కమిషన్ రిపోర్టును తిరస్కరించాలనీ, కేసరగడ్ తాలూకాను కేరళలోనే ఉంచాలని నేడిక్కడ జరిగిన కేరళ సంయుక్త సోషలిస్టుపార్టీ సమావేశం డిమాండ్ చేసింది. తండ్రగిరి నదికి ఉత్తరంగావున్న కేసరగడ్ తాలూకాలో అధికభాగాన్ని మైసూరులో చేర్చాలని మహాజన్ కమిషన్ సిఫార్సు చేసింది.

కేరళ లో ప్రాంతీయ భాషయైన మళయాళాన్ని అధికార భాష గావించాలని సమావేశం సూచించింది.

హిందీరాష్ట్రాలు దక్షిణాభారతాన్ని కొల్లిటి నేర్చుకోవాలని సమావేశం కోరింది.

కేరళ ఎస్. ఎస్. పి. రాష్ట్ర కమిటీకి శ్రీయుతులు కె చంద్రశేఖర్ చైర్మన్‌గానూ కె కుంజిరామ కురుప్ కార్యదర్శిగానూ మళ్ళీ ఎన్నుకోబడ్డారు

ఈ సమావేశం నేడు మూడవరోజున పూర్తయింది.

సెలకు రు 550 నీరు, విద్యుచ్ఛక్తి వినియోగం

కేంద్ర హోంమంత్రికి ప్రథమ స్థానం

న్యూఢిల్లీ డిసెంబరు 17

కేంద్రంలోవున్న 54 మంత్రులలో 28 మంది మంత్రులు తమ అధికార నివాస గృహాలలో గృహోపకరణాలకు 200 రూపాయలు కంటె ఎక్కువ ఖర్చుచేసే నీరు విద్యుచ్ఛక్తి ఉపయోగ చుకుంటున్నారని అధికారులు వెల్లడించిన వివరాల ద్వారా తెలుస్తున్నది.

ఈ జాబితాలో ప్రధానమంత్రి లేరు.

అయితే కేంద్ర హోంమంత్రి మాత్రం నెలకు 550 రూపాయలనీరు, విద్యుచ్ఛక్తి వినియోగించి ప్రథమ స్థానం పొందారు.

భాషా బిల్లు ఆమోదం దేశ ఐక్యతా, సమగ్రతలకు భంగకరం: కామరాజ్ ఆందోళన

న్యూఢిల్లీ, డిసెంబరు 17

లోక్‌సభలో ఆమోదించబడిన అధికార భాషా సవరణ బిల్లు దేశ ఐక్యతకు, సమగ్రతకు అవరోధంగా నిలవగలదన్న భయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేటిక్కడ ఒక ప్రకటన చేస్తూ వ్యక్తపరిచారు.

కేంద్ర సర్వీసులో ఉద్యోగాలు చేయటానికి హిందీకాని ఇంగ్లీషుకాని వచ్చి ఉండాలన్న నిర్బంధం ఆమోదించబడడం మూలంగా తమకి కష్టం కలుగుతోందని అయన అన్నాడు.

తమతమ ప్రాంతీయ భాషలను నేర్చుకున్న హిందీయేతర రాష్ట్రాల ప్రజలు తమను కూడా కేంద్ర సర్వీసుల్లో చేర్చుకోవాలన్న డిమాండ్‌ను మరల అవుచేయలేం అని శ్రీ కామరాజ్ అన్నారు.

ఏ సవరణలులేని అసలు ప్రతిపాదనను ఆమోదించినట్లయితే ఈ గొడవ లేమీ ఉండ

ఉప్పుమీద బ్రిటిష్ పాలకుల ధనార్జన

జోధ్‌పూర్‌లో ఆరంభమైన చరిత్రకారుల మహాసభ వెల్లడి

(యు. ఎన్ ఐ విలేకరి)

జైపూర్, డిసెంబరు 17

బ్రిటిష్ పాలకులు మన దేశాన్ని పాలించిన రోజుల్లో ప్రాకృతికంగా మానవ నిత్య జీవితావసరాల్లోకల్లా అతిముఖ్యమైన ఉప్పును సైతం మన ప్రజలకు అందకుండా అడ్డుకొట్టి కోట్లు గడించారు.

కేవలం ఒక్క రాజస్థాన్‌లో ఉప్పు ఉత్పత్తిమీద బ్రిటిష్‌వాళ్ళు 1870-1898 సంవత్సరాల మధ్య సాలీనా 11 కోట్ల 70 లక్షల రూపాయలు ఆర్జించేవారు. స్వదేశ సంపానాలకు మరో 8 కోట్ల 40 లక్షల మొత్తం దక్కేది.

ఈ విషయాన్ని చరిత్రకారుల మహాసభ ప్రారంభమైన తర్వాత కాంగ్రెస్‌లో ఒక ప్రముఖ నిరీక్షకుడు వెల్లడించారు.

రోహతాస్ ఫ్యాక్టరీ కార్మికుల సమ్మెకు పిలుపు

ఫ్యాక్టరీ మూసివేతకు నిరసనగా బీహార్ పి యస్ పి. చే

పాట్నా, డిసెంబరు 13

బీహార్ ఐక్యసంఘటన ప్రభుత్వాన్నుండి పి.యస్.పి మంత్రులు నలుగురు రాజీనామా చేసిన తర్వాత, తదనంతర పర్యగా డాల్మియానగర్‌లోని రోహతాస్ చక్కెర ఫ్యాక్టరీని మూసివేసినందుకు నిరసనగా డిసెంబరు 19 న సమ్మె చెయ్యాలని బీహార్ పి.యస్.పి. కార్యవర్గం నేడు నిర్ణయించింది.

అన్ని చక్కెర ఫ్యాక్టరీ కేంద్రాల్లోను కార్యాచరణ కమిటీలను ఏర్పాటు చేయాలని కూడా కార్యవర్గం నిర్ణయించింది.

ఇటీవల బీహార్ ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చిన రోహతాస్ ఖండసారి చెక్కర ఫ్యాక్టరీకి చెరకు సప్లు చేయ్యవద్దని డాల్మియా నగర్‌లో చెరకు ఉత్పత్తిదార్లను కోరారు.

రాష్ట్రాలలోని కేంద్ర ప్రభుత్వ భవనాలు

పన్ను చెల్లించటానికి కేంద్రం సమ్మతి

హైదరాబాద్, డిసెంబరు 16

రాష్ట్రంలో తనకుగల భవనాలపై పన్నును చెల్లించటానికి కేంద్ర ప్రభుత్వం సమ్మతించింది. అయితే భవనాల విలువలో 75 శాతం మీద మాత్రమే పన్నును చెల్లిస్తుంది.

కేంద్ర ప్రభుత్వ భవనాలపై పన్ను చెల్లింపుకు రాజ్యాంగంలో మినహాయింపునుంది. అయితే స్థానిక సంస్థలు అనేకం ఆర్థిక ఇబ్బందులను లోనవుతున్న దృష్ట్యా పన్ను చెల్లింపుకు గురించి ఎప్పటినుంచో కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

ఇటీవల జరిగిన రాష్ట్రాల స్థానిక స్వపరిపాలనా మంత్రుల సమావేశం కూడా ఈ విషయానికి అనుకూలంగా నిర్ణయం చేయవలసిందిగా కేంద్రాన్ని కోరింది.

విజయవాడ ప్రాంత జీవిత భీమా ఏజంట్ల కార్యవర్గ ఎన్నికలు

విజయవాడ, డిసెంబరు 17

విజయవాడ జీవితభీమా ఏజంట్ల కార్యవర్గ ఎన్నికలు ఈనెల 19 వ తేదీన ఇక్కడి మెడికల్ అసోసియేషన్ హాలులో జరిగాయి.

ఎన్నికలు శ్రీయుతులు యస్. సత్యనారాయణ, కె. జి. రావు పర్యవేక్షణలో జరిగాయి.

అధ్యక్షులుగా శ్రీ కె వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులుగా శ్రీ యు తు ఉ ది. హెచ్ అచ్యుత రామయ్య, యం. పున్నారావు ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శిగా శ్రీ యస్. సత్యనారాయణ, కోశాధికారిగా శ్రీ జి. వాసుదేవరావు ఎన్నికయ్యారు.

కార్యవర్గ సభ్యులుగా ఇంకా 13 మందిని ఎన్నుకున్నారు

భాషాబిల్లు పట్ల సంతోష ప్రకటన

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యులచే

న్యూఢిల్లీ, డిసెంబరు 16

అధికార భాషా సవరణ బిల్లులో హిందీకి చరణాకి వెయ్యబడిందనీ. కాని లోక్ సభలో ఆంగీకరించబడిన బిల్లు హిందీ భాషను అక్షమించి రక్షించిందనీ తెలియజేస్తూ నేడు 12 మంది కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యులు భాషాబిల్లు పట్ల సంతోషం ప్రకటించారు.

దక్షిణ మధ్య రైల్వే మహిళా సంస్థ కోయిన సర్‌లోని టూకంప బాధితులకు 50 బ్లాంకెట్లను 40 చీరలు ఏ రాళంగా పంపారు.

గుంటూరులో మిర్చి ఎగుమతి కేంద్రం

స్థాపనకు సన్నాహాలు

హైదరాబాద్, డిసెంబరు 16

మిరపకాయల ఎగుమతి కేంద్రం ఒకటి గుంటూరులో నెలకొల్పబడుతుంది రాష్ట్ర ఎగుమతుల అభివృద్ధి శాఖ ఏలుబడిపై మిరపకాయల ఉత్పత్తిదారులు, వర్తకులు కలసి నేరుగా మిరపకాయలను ఎగుమతులను చేసే కేంద్రాన్ని నెలకొల్ప దల్చారు.

ప్రస్తుతం ఇతర రాష్ట్రాల వర్తకులు గుంటూరులో మిరపకాయలకొని విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

క్రిందటి సంవత్సరం గుంటూరు మార్కెట్ నుండి 11 కోట్ల రూపాయల మిరపకాయలు అమ్మకం జరిగిందని ఒక ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

క్రిందటి సంవత్సరం రాష్ట్రంలో 50 వేల టన్నుల మిరపకాయలు ఉత్పత్తిని నాయనీ ఈ సంవత్సరం ఉత్పత్తి 80 వేల టన్నులుండుందని భావించబడుతోందనీ ఆ యన చెప్పారు.

యూరప్ దేశాలకు ద్రాక్ష పండ్లను ఎగుమతి చేసే సంస్థను ఏర్పరచాలన్న ప్రతిపాదన ఉన్నదనీ, 10 వేల టన్నుల వివిధ రకాల ద్రాక్షలు ఆంధ్రలో పండించబడుతున్నాయనీ, దాని మూలంగా 5 నుండి 6 కోట్ల రూపాయల విదేశీ మారకం లభించటానికి అవకాశం వుందనీ ఆయన అన్నారు.

మహారాష్ట్ర కమ్యూనిస్టు సమితి సమావేశం

డిసెంబరు 26 నుండి

బొంగాబాద్, డిసెంబరు 16

భారత కమ్యూనిస్టుపార్టీ, మహారాష్ట్ర సమితి డిసెంబరు 26 నుండి బొంగాబాద్‌లో మూడు రోజులపాటు సమావేశమౌతుంది. ఈ సమావేశాన్ని శ్రీ వర్ధంగాయి ప్రారంభిస్తారు. శ్రీయుతులు డాంగే, డాక్టర్ జెడ్ ఏ. అహ్మద్, నానాపాటిల్ ప్రభృతులు హాజరౌతారు.

రాజకీయ సమస్యలనే గాక, మహారాష్ట్ర మైనారిటీ సరిహద్దు వివాదంపై మహాజన్ రిపోర్టు, విద్యుత్ పరిశ్రమ సమస్య మహారాష్ట్రకింద్, జాతీయ ఐక్యత మున్నగు విషయాలను గూర్చికూడా సమావేశం చర్చిస్తుంది. (యు ఎన్.ఐ.)

కార్మికవర్గ ప్రయోజనాలకై వివిధ ట్రేడ్ యూనియన్ కేంద్ర సంస్థల ఉమ్మడి వేదిక

అవసరమని ఏ. ఐ. టి. యు. సి. కార్యదర్శి శ్రీ సతీష్ లూంబా విజ్ఞప్తి

